# "జై జవాన్!"

—బి. విద్యాసాగర్

డిసెంబరు నెలలో భారత, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం చెలరేగింది. అనుకోకుండా, అకస్మాత్తుగా పాకిస్తాన్ విమానాలు మన భూభాగంలో ప్రవేశించి, మన స్థావరాలపై బాంబులు వేశాయి. వెంటనే మన సైన్యం, విమాన దళం, నౌకా దళం పాకిస్తాన్‌పై యెదురు దెబ్బతీశాయి. దేశంలో తీవ్ర ఘ చలనం కలిగింది. ఎవరినోట విన్నా యుద్ధం గురించిన వార్తలు, వ్యాఖ్యానాలు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పట్టణంలోనూ, ప్రతి నగరంలోనూ అందరూ ఆసక్తితో యుద్ధం గురించిన తాజా వార్తలు తెలుసుకోవడంకోసం, రేడియోల దగ్గర గుమికూడి, యుద్ధ పరిస్థితిని గురించి తెలుసుకుంటున్నారు. ఇంట్లో రేడియో వున్నవారు, న్యూస్ వచ్చే సమయానికి రేడియో ట్యూన్ చేసి, వార్తలు తెలుసుకుంటున్నారు.

రాఘవయ్యగారు యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి, చాలా ఆందోళన చెందుతున్నారు. ఆయన కొడుకు వీర్రాజు సైన్యంలో పనిచేస్తున్నాడు. అతనికి ఈ యుద్ధంలో యేమి ఆపద కలుగుతుందోనని అతని తల్లిదండ్రులు భయపడుతున్నారు. అతని కెటువంటి ఆపద కలుగకూడదని భగవంతుని ప్రార్థిస్తున్నారు. తన కొడుకు దేశం కోసం పోరాడుతున్నాడని వొకపక్క గర్వపడుతునే మమకారం చంపుకోలేక, తన కొడుకు అసలు సైన్యంలో చేరకుండావుంటే బాగుండేది అని భావించసాగారు. యుద్ధప్రారంభం కావడానికి వొక రెండు నెలల ముందు వీర్రాజు తన స్వగ్రామం శలవుపెట్టి వచ్చి, తల్లి దండ్రులను చూసి వెళ్ళాడు. ఆ తర్వాత తను క్షేమంగా వున్నట్లు నాలుగు వుత్తరాలు వ్రాశాడు. యుద్ధం ప్రారంభం అయినాక అతని దగ్గరనుంచి వుత్తరం లేదు ...ఎలా రాస్తాడు!... యుద్ధంలో వూపిరాడకుండా సరిపోతుంది. ప్రతికలలో వార్తలను బట్టి అతని క్షేమ సమాచారాలు వూహించుకోవాలి. రాఘవయ్యగారు రోజూ హనుమంతరావుగారింటికి వెళ్ళి ఆయన చెప్పిన యుద్ధవార్తలు విని, గాయపడిన, మరణించిన, కనుపించకుండా పోయిన సైనికుల జాబితాలో తన కొడుకు వీర్రాజు పేరు లేదని నిర్ధారణ చేసుకుని యింటికి తిరిగి వస్తున్నాడు.

యుద్ధం తీవ్రంగా జరుగుతోంది. ఆ గ్రామంలోవున్న యిద్దరు యువకులు రంగారావు భుజంగరావు వుద్యోగం లేకుండా కాలక్షేపం చేస్తూ, కనుపించిన ప్రతి ప్రకటన చూసి దరఖాస్తులు పంపుకుంటూ, ఇంటర్వ్యూలకు వెళ్ళి వుద్యోగాలు రాక, విసిగి వేసారినవారు యుద్ధం వచ్చిందనేటప్పటికి, వాళ్ళలో వుద్రేకం చెలరేగి దేశభక్తి కలిగి, యుద్ధంలో దేశంకోసం పోరాడి మన దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలనీ దీక్షతో రంగంలోకి దూకారు. ఇద్దరూ సైన్యంలో చేరడానికి బయలుదేరారు. వాళ్ళ తల్లి తల్లిదండ్రులు వారించినా వినలేదు. ఇంట్లో ఖాళీగా కూర్చోవడం కంటే, దేశం కోసం పోరాడి యుద్ధంలో వీరమరణం పొందటం మేలని వారికి అనిపించింది. ఇటువంటి తరుణం లేదని వాళ్ళ తల్లిదండ్రులు రంగారావు, భుజంగరావు సైన్యానికి అంగీకరించారు. వాళ్ళను ఆప్యాయంగా ఘనమైన వీడ్కోలు యిచ్చారు. ఆరోజు వుదయం రైలు బయలుదేరే వచ్చే, వాళ్ళను గ్రామస్తులు ఆశీర్వదించారు. దేశం కోసం పోరాడటానికి తమ గ్రామం నుంచి యిద్దరు యువకులు వెళ్ళటం తమకు గర్వకారణం అన్నారు. ఆ యిద్దరు యువకులు ధైర్య సాహసాలతో యుద్ధంలో పాల్గొని తమ గ్రామానికి, తమకు కీర్తిని తెస్తారని ఆశాభావం వెలిబుచ్చారు.

రంగారావు రంగంలో దూకాడు. భుజంగరావు శత్రుదేశంపై పగపట్టి వోడించాలనే కృతనిశ్చయంతో బయలుదేరాడు. ఇద్దరూ అరోజే ప్రయాణం అయినారు. వాళ్ళువెళ్ళి సైన్యంలో చేరినట్లు తల్లిదండ్రులకు తెలియచేశారు.

యుద్ధం తీవ్రంగా సాగుతోంది. శత్రువుల విమానాలు, నౌకలు, టాంకులు ధ్వంసం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అవి చదువుకుని, రేడియోలో వార్తలు విని దేశ ప్రజలు గర్వపడుతున్నారు. మనదేశం కోల్పోయిన విమానాలు, టాంకుల గురించిన వార్తలు చదివి కొద్దిగా బాధపడుతున్నారు. మన సైనికులు కొంత మంది మరణించారనే వార్తలు ప్రజలకు బాధకలిగించాయి. యుద్ధం అన్నాక రెండు పక్షాలలోనూ కొంత నష్టం తప్పదు.

[ తరువాయి 13 పుట ]

[8వ పుట నుండి]

యుద్ధం ముగిసింది వీర్రాజు, రంగారావు, భుజంగరావు తాము క్షేమంగా వున్నట్లు తమ తల్లిదండ్రులకు తెలియచేశారు. ఆ వుత్తరాలు చదువుకని వారి తల్లిదండ్రులు అమితానందం పొందారు. దేశ కోసం తమ పిల్లలు యుద్ధంలో పోరాడి విజయం సాధించినందుకు గర్వపడారు. రంగారావు, భుజంగరావు స్వగ్రామానికి తిరిగివచ్చారు. వారి గ్రామస్థులు వొక సభ యేర్పాటుచేసి ఘనమైన స్వాగతం యిచ్చారు. వారు యుద్ధంలో తమ అనుభవాలను గురించి ప్రసంగించారు. ఆ సభలో వీర్రాజు యుద్ధంలో ప్రదర్శించిన ధైర్యసాహసాల గురించి కొనియాడారు. తర్వాత కొద్దిరోజులకే, యుద్ధంలో పాకిస్తాన్ టాంకులు కొన్నింటిని ధ్వంసం చేసినందుకు, వీర్రాజుకు "వీరచక్రం" యిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

---

## ప్రకటన

మహారాజశ్రీ శ్రీకాకుళం

డి॥ మునసబు కోర్టువారి

సముఖమునకు

O. S. 206 of 1968

E. P. No. 93 of 71

చల్లా ధర్మారావు వగైరా

—D. H. S. వాద్దు

Vs,

గోరు లక్ష్మీదేవి వగైరా

—J. Ds. Defendants.

డి హెచ్. ఎస్, వాద్దు తాల్లూకా పబ్లిక్ యాక్షన్ మెమో.

యీ నెంబరులో ప్రొక్లమేషను షెడ్యూలు దాఖలా 1,2 ప్రతులుగా యున్న శ్రీకాకుళం జిల్లా సబురి॥ యిల్లా శ్రీకాకుళం బస్తి మునిసిపాలిటీ చౌకు వార్డు పెద్దబజారుకు వెళ్లె రోడ్డు తూ॥ శ్రేణిలోయున్న JD హక్కు అనుభవములోయున్న తూ॥ప॥ 50 మూరలు ఉ॥ద॥ 14 మూరలు కొలతలుగల 1/2 సంవత్సరం ను 19-8-6 పన్ను చెల్లె Asst No 2858 రు గల నెం డి Asst No. 1841 రు గల రెండు గదుల పెంకుటిల్లు గృహనివేశనావర్ణ స్థలములతోసహా పైకోర్టు వారి యెదుట తే 6-3-72 దిని పగలు 11 గం॥లగాయతూ సాయంకాలము 5 గం॥వరకు వేలం జరుపబడును. వలయువారు సదరు వేలంలో పాల్గొనవచ్చును యిందు మూలముగా ప్రచురణ చేయడమైనది.

Expa t Price

Ist Rs. 5000/-

IInd 1000/-

P. Someswara Rao

Advocate,

for DH

Srikakulam

---

## ప్రకటన

శ్రీ తణుకు ఫస్టు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 90 of 1969

E. P. No. 91 of 1971

ఆకెళ్ళ కమండేశ్వరుడు

—వాది

E. J. Hookans, Phones Inspector Hyderabad.

—ప్రతివాది

వాదితరపు అడ్వర్ టేజ్ మెంట్

యీ నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ప్రతివాది తాల్యూకా శాలరీ 18-9-71 సం॥రం తేదీని జప్తు కాబడినది అందులకు ఆక్షేపణలువున్న తెలియచేసుకునే నిమిత్తం 25-2-72 సం॥రం తేదీకి వాయిదా అయియున్నది ఆరోజున ప్రతివాది స్వయముగా గాని, వకీలు గారి ద్వారాగాని యీ కోర్టుకు హాజరయి ఆక్షేపణలువున్న తెలియపర్చుకోవలెను లేనియెడల ప్రతివాది పరోక్షమందు విచారణ కాబడి తదుపరి జరుగవలసిన వారంటు గ్రంథము జరుపబడునని యిందుమూలముగా తెలియపర్చడమయినది:

దేవరకొండ గంగాధర రామారావు

వాది తరపు అడ్వొకేటు

---

## NOTICE

IN THE COURT OF THE DISTRICT MUNSIF DARSI

O. S. No 204/71

Bonthala Venkata Subbiah ... Plaintiff

Vs

Ramakishan Changanlal Jaju ... Defendent

The Plaintiff has instituted a suit against you for Rs 781-80Ps. You are hereby informed that the above suit is posted for suit notice to 14-3-72 through Sub-service by publication Take notice that in default of your appearance on the said date before this Court at 11' 0 Clock, the suit will be heard and determined in your absence.

S. Balaiah,

Advocate, Darsi.